కబడ్డీ పోటీల కరపత్రాలను ఆవిష్కరిస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

మేళ్లచెర్వులో తెలుగు రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలు

- హైదరాబాద్‌లో కరపత్రం ఆవిష్కరించిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

మేళ్లచెర్వు, మార్చి 4 : మహాశివరాత్రి జాతర సందర్భంగా మేళ్లచెర్వులో తెలుగు రాష్ట్రాల స్థాయి మెన్ అండ్ ఉమెన్ కబడ్డీ పోటీలు జరుగనున్నాయి. ఈ మేరకు సోమవారం హైదరాబాద్‌లో భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కబడ్డీ పోటీల కరపత్రాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో పోశం వీరారెడ్డి, బోగాల శంకర్‌రెడ్డి, గురవారెడ్డి, మంద రవి, నరేంద్ర, నిరంజన్ పాల్గొన్నారు.

గ్రామాలను సందర్శించి సమస్యలను పరిష్కరించాలి

ప్రజావాణిలో మాట్లాడుతున్న తాసీల్దార్, ఎంపీడీఓ

నూతనకల్, మార్చి 4 : ప్రతి రోజుకూ గ్రామాలను సందర్శించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని గ్రామాల ప్రత్యేకాధికారులకు తాసీల్దార్ శ్రీనివాస్ రావు, ఎంపీడీఓ సునీత సూచించారు. సోమవారం తాసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ వేసవి సమీపిస్తున్నందున తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. దోమల బెడద లేకుండా పారిశుధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసీల్దార్ శ్రీధర్, ఆయా శాఖల అధికారులు గుండురావు, లావణ్య, మురళీబాబు, కరుణాకర్ పాల్గొన్నారు.

జెండర్ కమిటీలు ఏర్పాటు చేయాలని వినతి

తాసీల్దార్ వినోద్‌కుమార్‌కు వినతిపత్రం అందిస్తున్న ఎంవీఎఫ్ సభ్యులు

ఆత్మకూర్.ఎస్, మార్చి 4 : గ్రామపంచాయతీల వారీగా జెండర్ కమిటీలు ఏర్పాటు చేయాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక, ఎంవీఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం తాసీల్దార్ వినోద్‌కుమార్, మండల అభివృద్ధి అధికారి హసీన్‌కు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ, ఎంవీఎఫ్ ఆధ్వర్యంలో కిశోర బాలికల కమిటీలు ఏర్పాటు చేసి బాల్య వివాహాల నిర్మూలన, లింగవివక్ష రూపుమాపడంపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఎంవీఎఫ్ ఆర్గనైజర్లు వత్సవాయి లలిత, నాయిని సైదులు, జయలలిత, వెంకటయ్య, జానకిరాములు, జానయ్య ఉన్నారు.

దక్కన్‌లో జాతీయ భద్రతా వారోత్సవాలు

భద్రతా ప్రమాణం చేయిస్తున్న పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌రావు

పాలకవీడు, మార్చి4 : మండలంలోని భవానీపురంలో గల దక్కన్ సిమెంట్ పరిశ్రమలో సోమవారం జాతీయ భద్రతా వారోత్సవా లు నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసరాజు మాట్లాడుతూ.. 53వ జాతీయ భద్రతా వారోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. నూతన టెక్నాలజీని ఉపయోగించడం ద్వారా భద్రత మెరుగుపర్చుకోవచ్చన్నారు. అనంతరం సిబ్బంది, కార్మికులతో భద్రతా ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో సీజీఎం నాగమల్లేశ్వర్‌రావు, భద్రతా కమిటీ సెక్రటరీ పీఎస్ రావు పాల్గొన్నారు.

కల్లూరులో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న జడ్పీటీసీ నర్సయ్య

నేరేడుచర్ల, మార్చి 4 : మండలంలోని కల్లూరులో సీసీ రోడ్డు పనులను జడ్పీటీసీ రాపోలు నర్సయ్య సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంత్రి ఉత్తమ్ సహకారంతో మంజూరైన ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.10లక్షలతో రోడ్డు పనులు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు చినవెంకట్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రావు, భాస్కర్‌రావు, జ్యోతిబాబు పాల్గొన్నారు.

పామాయిల్ సాగుతో అధిక ఆదాయం

నాగారం, మార్చి 4 : నీటి వసతి ఉన్న రైతులు పామాయిల్ సాగు చేసి అధిక ఆదాయం పొందవచ్చని తుంగతుర్తి ప్రాంతీయ ఉద్యానవన అధికారి స్రవంతి అన్నారు. సోమవారం మండలంలోని వర్ధమానుకోటలో కొత్త లింగారెడ్డి అనే రైతు సాగు చేసిన పామాయిల్ తోటను పరిశీలించి ఆమె మాట్లాడారు. పామాయిల్ మొక్కలను మూడేండ్లు సంరక్షిస్తే 30 ఏండ్ల వరకు ఆదాయం పొందవచ్చన్నారు. తక్కువ సమయంలో తక్కువ ఖర్చుతో అధిక ఆదాయం పొందవచ్చని రైతులకు సూచించారు. కార్యక్రమంలో క్షేత్ర సహాయకులు రంగు ముత్యంరాజు, సైదులు, మల్లేశ్ పాల్గొన్నారు.

సాగర్ నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలి

- సీపీఐ మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు

గరిడేపల్లి, మార్చి 4 : సాగర్ ఎడమ కాల్వకు నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు కోరారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ భూగర్భజలాలు అడుగంటి పంటలు ఎండుతున్నాయని, సాగర్ రిజర్వాయర్‌లో 515 అడుగులకు పైగానే నీటి మట్టం ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలన్నారు. రాష్ట్ర భారీ, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఈ ప్రాంతం వారే కాబట్టి రైతుల బాధలను అర్థం చేసుకుని వెంటనే సాగు, తాగునీటి అవసరాలకు నీటిని విడుదల చేయించి అండగా నిలువాలన్నారు.

నీటిఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలి

- సీపీఐ జిల్లా నాయకుడు ధనుంజయనాయుడు

నేరేడుచర్ల మార్చి 4 : మండలంలో నీటి ఎద్దడి నివారణకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా నాయకుడు ధనుంజయనాయుడు కోరారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని పులగంబండతండాతోపాటు వివిధ గ్రామాల్లో భూగర్భజలాలు ఎండిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. తక్షణమే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు రావుల సత్యం, సింహాద్రి, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గాల వారీగా స్వీప్ కార్యక్రమాలు చేపట్టాలి

- కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

స్వీప్ కార్యక్రమాల ఫ్లెక్సీని ప్రదర్శిస్తున్న కలెక్టర్ వెంకట్రావ్

సూర్యాపేట, మార్చి 4 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నియోజక వర్గాల వారీగా స్వీప్ కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లతో కలిసి స్వీప్ కార్యక్రమాల ఫ్లెక్సీని ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికల్లో నియమించిన నోడల్, సెక్టార్ అధికారులు నిబద్ధతతో పనిచేశారని, అదే తరహాలో పార్లమెంట్ ఎన్నికల్లో పని చేసి జిల్లాకు గుర్తింపు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో జడ్పీ సీఈఓ అప్పారావు, డీఆర్‌డీఓ మధుసూదన్‌రాజు, డీఎఫ్‌ఓ సతీశ్‌కుమార్, డీపీఓ సురేశ్‌కుమార్ పాల్గొన్నారు.

భూ సమస్యలను వేగంగా పరిష్కరించాలి

సూర్యాపేట : జిల్లాలో భూ సమస్యలను వేగంగా పరిష్కరించాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజావాణి నిర్వహించగా అర్జీదారుల నుంచి పెద్ద సంఖ్యలో ఫిర్యాదులు వచ్చాయి. 131 మంది ప్రజావాణిలో దరఖాస్తు చేసుకోగా, అందులో 92 మంది భూ సమస్యల పరిష్కారం కోసమే దరఖాస్తులు ఇచ్చారు. ఇతర శాఖలకు 39 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యంగా ఉండకుండా వేగంగా పరిష్కరించాలన్నారు. ప్రజాపాలన సేవా కేంద్రాల్లో దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ వేగవంతం చేయాలని, అందుకు ప్రత్యేకాధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు.

మునగాల జడ్పీటీసీ ప్రమీలపై అనర్హత వేటు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బుర్రి శ్రీరాములు

- జడ్పీటీసీగా దేశిరెడ్డి జ్యోతిని ప్రకటించిన కలెక్టర్
- అంతిమంగా న్యాయమే గెలిచింది
- సీపీఎం సీనియర్ నాయకుడు శ్రీరాములు

మునగాల, మార్చి 4 : ఎన్నికల్లో తప్పుడు సమాచారం ఇచ్చిన మునగాల జడ్పీటీసీ నల్లపాటి ప్రమీలపై అనర్హత వేటు పడిందని సీపీఎం సీనియర్ నాయకుడు బుర్రి శ్రీరాములు అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2019లో జరిగిన జడ్పీటీసీ ఎన్నికల్లో నల్లపాటి ప్రమీల తన సంతానం విషయంలో ఎన్నిల అధికారులకు తప్పుడు సమాచారం అందజేసిందన్నారు. జడ్పీటీసీగా గెలుపొందిన ప్రమీలపై ప్రత్యర్థి దేశిరెడ్డి జ్యోతి కోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు. ఆరోపణ నిరూపణ కావడంతో హుజూర్‌నగర్ కోర్టు ప్రమీలపై అనర్హత వేటు వేస్తూ ఆమె తరువాత ఎక్కువ ఓట్లు పొందిన దేశిరెడ్డి జ్యోతిని జడ్పీటీసీగా గుర్తించాలని గత నెలలో తీర్పు వెలువరించిందన్నారు. దాంతో జ్యోతి తనను జడ్పీటీసీగా గుర్తించాలని కలెక్టర్ వెంకట్రావ్, అప్పటి జడ్పీ సీఈఓ సురేశ్‌కు కోర్టు తీర్పు ఉత్తర్వులు అందజేశారని చెప్పారు. దాంతో ప్రమీలపై అనర్హత వేటు వేసి జ్యోతిని జడ్పీటీసీగా ప్రమాణ స్వీకారం చేయించాలని కలెక్టర్ వెంకట్రావ్ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. జ్యోతి విషయంలో ఆలస్యమైనా అంతిమంగా న్యాయమే గెలిచిందని శ్రీరాములు పేర్కొన్నారు. సమావేశంలో దేశిరెడ్డి జ్యోతి, చందా చంద్రయ్య, స్టాలిన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

జీవనభృతి ఇవ్వడం లేదని వృద్ధుల ఆత్మహత్యా యత్నం

ఆత్మహత్య యత్నం చేసుకుంటున్న వృద్ధురాలుని అడ్డుకుంటున్న మహిళా పోలీస్

సూర్యాపేట, మార్చి 4 : వృద్ధాప్యంలో ఉన్న అత్తమామను చూసుకోవాల్సిన కోడలు పట్టించుకోవడం లేదని, కనీసం జీవనభృతి కూడా ఇవ్వడం లేదని కలెక్టరేట్ ఎదుట వృద్ధ దంపతులు ఆత్మహత్యా యత్నం చేసిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. మునగాల మండల కేంద్రానికి చెందిన బాధితుడులు పిడమర్తి ఎలిషమ్మ, వెంకన్న పురుగుల మందు డబ్బాతో వచ్చి కలెక్టరేట్ వద్ద తాగడానికి ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తన కుమారుడు పిడమర్తి చిరంజీవి హైదరాబాద్‌లో కానిస్టేబుల్‌గా ఉద్యోగం చేస్తుండగా 2022 జూన్ 6న జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించాడని చెప్పారు. కుమారుడి ఉద్యోగం కోడలు బొమ్మరబోయిన రజినికి ఇచ్చారని, ప్రస్తుతం డీజీపీ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తుందన్నారు. చిరంజీవి తమకు ఏకైక కుమారుడు కావడంతో అతని జీతమే మాకు జీవనాధారంగా మారిందని, ఈ క్రమంలో అతని మరణం తరువాత మా బతుకులు అగమ్యగోచరంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. చిరంజీవి మరణం తరువాత 2022 జూలై 23న పెద్దమనుషుల సమక్షంలో చిరంజీవికి ఉన్న ఆస్తిలో, ప్రభుత్వం నుంచి వచ్చే బెనిఫిట్స్‌లో మూడు వాటాలుగా విభజించాలని తీర్మానం చేసినట్లు తెలిపారు. కానీ, నాటి నుంచి ఆస్తులు ఇవ్వకుండా, జీవనభృతి ఇవ్వకుండా చేయడంతో కోదాడ ఆర్డీఓకు ఫిర్యాదు చేశామన్నారు. 2023 ఆగస్టు 28న కోదాడ ఆర్డీఓ నిర్ణయం ప్రకారం. జీవన భృతి అందించాలని, రజిని జీతం నుంచి ప్రతినెలా రూ.5వేలు ఇచ్చేలా నిర్ణయించారని చెప్పారు. అందరి సమక్షంలో సంతకాలు చేసినా నేటికీ జీవనభృతి ఇవ్వకుండా బెదిరిస్తుందని ఆవేదన వ్యక్త చేశారు. అదనపు కలెక్టర్ లత వారికి కౌన్సెలింగ్ ఇచ్చి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో అక్కడి నుంచి వెళ్లిపోయారు.

డీఎస్సీలో పోస్టులు పెంచాలి

- బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకుడు లింగయ్యయాదవ్

సమావేశంలో మాట్లాడుతున్న వీరబోయిన లింగయ్యయాదవ్

బొడ్రాయిబజార్, మార్చి 4 : మెగా డీఎస్సీ వేస్తామని చెప్పిన ప్రభుత్వం 11వేలతో డీఎస్సీ ప్రకటించడం సమంజసం కాదని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ వీరబోయిన లింగయ్యయాదవ్ అన్నారు. సోమవారం సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇటీవల ప్రకటించిన డీఎస్సీలో మొత్తం 11,062 పోస్టులు మాత్రమే ఉన్నాయని, అందులో సెకండరీ గ్రేడ్ టీచర్స్ పోస్టులే ఎక్కువ ఉన్నాయని పేర్కొన్నారు. పూర్తి స్థాయిలో ఖాళీలను గుర్తించిన తరువాత టెట్ నిర్వహించి 20వేలకు తగ్గకుండా మెగా డీఎస్సీ ప్రకటించాలని కోరారు. లేని పక్షంలో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలోజు మహేశ్, బయ్యా రాజేశ్, ఉప్పుల మధుసూదన్, మేడిపల్లి వంశీ, అంజి, వీరబోయిన మహేశ, నరేశ్, రమేశ్ పాల్గొన్నారు.

మహాశివరాత్రికి ఏర్పాట్లు పూర్తి

సమావేశంలో మాట్లాడుతున్న ఆలయ చైర్మన్ అమర్

హుజూర్‌నగర్, మార్చి 4 : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులకు ఇబ్బంది కలుగకుండా అన్ని ఏర్పాటు పూర్తి చేసినట్లు పార్వతీ భీమలింగేశ్వర ఆలయ చైర్మన్ బెల్లకొండ అమర్ తెలిపారు. సోమవారం పట్టణంలోని ఆలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 8న ఉదయం 4 గంటల నుంచి స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో ఈఓ కొండారెడ్డి, ధర్మకర్తలు సైదులు, పుష్ప, శ్రీనివాసచారి, రాజు, రవి పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్‌గా లత బాధ్యతల స్వీకరణ

సూర్యాపేట, మార్చి 4 : జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ)గా బీఎస్ లత సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన బదీలీల్లో భాగంగా వెంకట్‌రెడ్డి స్థానంలో జగిత్యాల అదనపు కలెక్టర్‌గా బీఎస్ లతను ఇక్కడికి బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక చొరవ తీసుకుంటానని తెలిపారు. ఆమెకు అధికారులు, రెవెన్యూ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

- ఎంపీపీ గూడెపు శ్రీనివాస్

హుజూర్‌నగర్‌రూరల్, మార్చి 4 : హుజూర్‌నగర్ మండలంలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో పైప్‌లైన్ లీకేజీలు కాకుండా చూడాలన్నారు. అవసరం ఉన్న చోట బోర్లు వేయించేందుకు మంత్రి ఉత్తమ్‌తో మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ లావణ్య, గ్రామపంచాయతీ ప్రత్యేకాధికారులు శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్యామల, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపిన 30మందికి జరిమానా

హుజూర్‌నగర్, మార్చి 4 : నేరేడుచర్ల, చింతలపాలెం, గరిడేపల్లి, మేళ్లచెరువు, హుజూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ల్ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడపడం, ఇసుక రవాణా లాంటి నేరాలకు పాల్పడిన 30 మందికి రూ.28 వేల జరిమానా విధిస్తూ జూనియర్ సివిల్ జడ్జి మారుతీప్రసాద్ సోమవారం తీర్పు ఇచ్చారు. జరిమానా చెల్లించని పక్షంలో మూడు రోజుల సాధారణ జైలు అనుభవించాలని వెల్లడించారు.

బ్యాగుల పంపిణీ

చిలుకూరు, మార్చి 4 : మండలంలోని నారాయణపురం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఇన్‌ఫోసిస్ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగిగా పని చేస్తున్న నల్లబోలు సంజీవ్‌రెడ్డి సోమవారం బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పని చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తమ్మనబోయిన శంకర్, గ్రామ కార్యదర్శి సారిక, ప్రధానోపాధ్యాయుడు యలగొండ శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇరిగేషన్ డీఈఈపై చర్యలు తీసుకోవాలి

- జర్నలిస్టుల ఆధ్వర్యంలో నిరసన

అర్వపల్లి, మార్చి 4 : జర్నలిస్టులను దూషించడమే కాకుండా వారిపై దాడులకు ప్రేరేపించిన డీఈఈ పిచ్చయ్యపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని మండల జర్నలిస్టుల ఆధ్వర్యంలో సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వర్ధమానుకోట శివారులోని పెద్దిన్ చెరువు చేపల కాంట్రాక్టర్ చేపలు పట్టేందుకు నీటిని వృథా చేస్తున్నాడని రైతులు ఫిర్యాదు చేయగా, చెరువు పరిశీలనకు వచ్చిన ఇరిగేషన్ డీఈఈ పిచ్చయ్య విచారణ పూర్తి కాకుండానే కాంట్రాక్టర్‌కు వత్తాసు పలుకుతున్నాడని, అందుకు జర్నలిస్టులు ప్రశ్నించగా డీఈఈ పిచ్చయ్య జర్నలిస్టులను దూషించి వారిపై దురుసుగా ప్రవర్తించడం హేయమైన చర్యగా పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ పత్రికల జర్నలిస్టులు పాల్గొన్నారు.

ఎస్ఐ వెంకట్‌రెడ్డికి సన్మానం

నాగారం, మార్చి 4 : నూతన ఎస్ఐగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన వెంకట్‌రెడ్డిని సోమవారం నాగారం బంగ్లా గ్రామస్తులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించారు. సన్మానించిన వారిలో కన్నెబోయిన అవిలయ్య, కన్నెబోయిన హరీశ్, శ్రీకాంత్, శంకర్, రవి, పూర్ణాచారి, లింగస్వామి, అనిల్, కరుణాచారి ఉన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌ఓ కోటాచలం

పల్స్ పోలియో కార్యక్రమం తనిఖీ

అర్వపల్లి, మార్చి 4 : పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటాచలం, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ వెంకట రమణ అర్వపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తనిఖీ చేశారు. పల్స్ పోలియో సందర్భంగా ఎంతమంది పిల్లలకు వ్యాక్సిన్ వేసి ఆన్‌లైన్‌లో నమోదు చేశారని అడిగి తెలుసుకున్నారు. వారి వెంట మండల వైద్యాధికారి మణిదీప్, సీహెచ్‌ఓ చరణ్, హెల్త్ అసిస్టెంట్ వీరయ్య, ఫార్మాసిస్టు మాధవి ఉన్నారు.

శేషవాహన సేవ నిర్వహిస్తున్న అర్చకులు

యోగానందుడికి శేషవాహన సేవ

అర్వపల్లి, మార్చి 4 : యోగానంద లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి శేషవాహన సేవను వైభవంగా నిర్వహించారు. సోమవారం ఉదయం వికనస శరణాగత స్థానం, అర్చనలు నిర్వహించారు. శేష వాహనంపై కొలువుదీరిన స్వామి, అమ్మవార్లను మాఢ వీధులతోపాటు పుర వీధుల్లో ఊరేగించారు. మహిళలు హారతులిచ్చి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, ధర్మకర్త కనుకు రేణుక, అర్చకులు రాంబాబు అయ్యంగారు, పవన్ కుమార్, భక్తులు పాల్గొన్నారు.

ముమ్మరంగా బాల ఉగ్రనరసింహుడి ఆలయ పనులు

నిర్మాణంలో బాల ఉగ్రనరసింహ స్వామి ఆలయం

కోదాడ రూరల్, మార్చి 4 : మండలంలోని ఎర్రవరం దూళ్లగుట్టపై సంవత్సరం కిత్రం వెలసిన బాల ఉగ్రనరసింహ స్వామి ఆలయ నిర్మాణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. సుమారు రూ.3.40 కోట్ల వ్యయంతో ప్రారంభించిన పనులు 2025 నాటికి పూర్తికానున్నట్లు ఆలయ డైరెక్టర్లు తెలిపారు. భక్తుల కోసం విశ్రాంతి మడపాలు, నిత్యాన్నదాన సత్రం, వంటశాల, యాగశాల నిర్మించనున్నట్లు తెలిపారు. ఆలయ గౌరవాధ్యక్షుడు బాషబోయిన భాస్కర్‌రావు మాట్లాడుతూ.. పదుల సంఖ్యలో ప్రారంభమైన భక్తులు అనతికాలంలోనే రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశావ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి భారీగా తరలిరావడంతో ఎర్రవరం సోషల్ మీడియాలో వైరల్ అయినట్లు తెలిపారు. ప్రస్తుతం పరీక్షల సమయం కావడంతో కొంత మేర భక్తులు తగ్గినప్పటికీ మార్చి చివరి నుంచి భారీగా పెరిగే అవకాశం ఉందన్నారు.

మహాలక్ష్మి, గృహజ్యోతి దరఖాస్తుల స్వీకరణ

ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

నేరేడుచర్ల, మార్చి 4 : అభయహస్తం 6 గ్యారెంటీల్లో భాగంగా సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన సేవా కేంద్రం ద్వారా మహాలక్ష్మి, గృహజ్యోతి దరఖాస్తులను ఎంపీడీఓ సోమసుందర్‌రెడ్డి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలకు అర్హులంతా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి విజయకుమారి, పర్యవేక్షకులు విజయనిర్మల, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్‌కుమార్, పంచాయతీ ఆపరేటర్ సంధ్యారాణి పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న రెనివేషన్ కమిటీ సభ్యులు

శంభులింగేశ్వరాలయ అభివృద్ధి కమిటీ బాధ్యతల స్వీకరణ

మేళ్లచెర్వు, మార్చి 4 : స్థానిక శంభులింగేశ్వరస్వామి ఆలయానికి 15 మంది సభ్యులతో కూడిన అభివృద్ధి కమిటీ సోమవారం బాధ్యతలు స్వీకరించింది. కమిటీ చైర్మన్‌గా శాగంరెడ్డి శంభిరెడ్డి, సభ్యులుగా గుగులోతు పద్మ, మామిడి గణేశ్, కర్నాటి సత్యనారాయణరెడ్డి, ఉన్నూరు వెంకటేశ్వర్లు, చిన్నపంగు చినబాబు, శాగంరెడ్డి గోవిందరెడ్డి, సుంకరబోయిన చందర్‌రావు, పందిరి నాగిరెడ్డి, ఓరుగంటి నరసింహారావు, పసుపులేటి శంభయ్య, ఉప్పుతల శంకర్, బావన వెంకటేశ్వర్‌రావు, కొంకపాక శివవిష్ణువర్ధన్‌శర్మతో ఈఓ గుజ్జుల కొండారెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో కొట్టె సైదేశ్వర్‌రావు, శాగంరెడ్డి గోవిందరెడ్డి, కాకునూరి భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ రామకృష్ణ, శంభయ్య పాల్గొన్నారు.

15 రోజులపాటు ఎస్సారెస్పీ కాల్వల్లో నీటిని కొనసాగించాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు యాదగిరిరావు

రైతు సంఘం సభ్యత్వ నమోదు చేస్తున్న కొలిశెట్టి యాదగిరిరావు

తుంగతుర్తి, మార్చి 4 : ఎస్సారెస్పీ కాల్వల ద్వారా నీటిని వారానికి కాకుండా 15 రోజుల వరకు కొనసాగించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు ప్రభుత్వాన్ని కోరారు. మండలం వెంపటిలో రైతు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎస్సారెస్పీ కాల్వల ద్వారా నీటిని వారంపాటే విడుదల చేయడంతో చివరి ఆయకట్టు వరకు నీరు అందక పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దండ వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు కందాల శంకర్‌రెడ్డి, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, రైతు సంఘం సహాయ కార్యదర్శి పల్లా సుదర్శన్, ఉప్పలయ్య, విష్ణుమూర్తి, ముత్తయ్య, నాగయ్య, సోమయ్య పాల్గొన్నారు.